షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 29 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

- ఆప్‌కే ఆ కీలక మైనార్టీ నేత మద్దతు!
- కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది.
- తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు
- లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలి
- ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపు

# రాష్ట్రానికి అంతర్జాతీయ సంస్థలు

- రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- "విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం
- పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించింది
- ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లో ప్రజల విశ్వాసాలను చూరగొన్నాం
- ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమతో ఒప్పందం కోసం ముందుకు వచ్చాయి
- రాష్ట్రంలోని యువతకు ఈ ఒప్పందాల ద్వార ఉపాధి దొరుకుతుంది
- దావోస్ పర్యటనపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల రాకపై సీఎం రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. తన దావోస్ పర్యటన గురించి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం మంత్రులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించిదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లో ప్రజల విశ్వాసాలను చూరగొన్నామని సీఎం అన్నారు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమకు అప్పగించిన భాద్యతను తాము నిర్వహిస్తున్నామన్నారు.దావోస్ పర్యటనలో ఎన్నడూ ఊహించని రీతిలో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమతో ఒప్పందం కోసం ముందుకు వచ్చాయని, రాష్ట్రంలోని యువతకు ఈ ఒప్పందాల ద్వార ఉపాధి దొరుకుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌కు - మిగతా 3లో



## రేవంత్‌రెడ్డి దృష్టిలో మోసం చేసుదు కూడా చారిత్రాత్మకమే

- నల్లగొండ రైతు ధర్నాలో కేటీఆర్..
- సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండు
- అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదు
- రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు అట్టర్‌ప్లాప్ అయ్యింది
- రాష్ట్రంలో ఏ ఊర్లో చూసుకున్నా పావులా వంతు కూడా రుణమాఫీ కాలేదని ఆరోపించారు
- 'ఇప్పుడు గ్రామ సభల్లో అధికారులను రైతులు నిలదీస్తున్నరు.

నల్లగొండ

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండని, అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నల్లగొండ రైతు ధర్నా లో మాట్లాడిన కేటీఆర్.. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు అట్టర్‌ప్లాప్ అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఏ ఊర్లో - మిగతా 3లో

## భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు

- తీవ్రంగా స్పందించిన ఎంఈఏ
- ఈ ఘటనలో ఐదుగురు మత్స్యకారుల గాయాలు
- దీనిపై న్యూఢిల్లీలోని శ్రీలంక యాక్టింగ్ హైకమిషనర్‌కు సమన్లు పంపిన భారత్
- తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఇండియా
- శ్రీలంక, భారత్ మధ్య ఉన్న జాలర్ల సమస్యను పరిశీలించాలని విదేశాంగ శాఖ ప్రకటన




## మల్లాపూర్ శక్తి సాయి నగర్‌లో జోరుగా అక్రమ నిర్మాణం





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 28** మల్లాపూర్ డివిజన్ శక్తి సాయి నగర్ లో వైష్ణోదేవి బార్ వెనకాల అనుమతులు ఒకలా ఉంటే నిర్మాణాలు మాత్రం మరోలా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ దారుడుఅనుమతులకు నిర్మాణాలకు ఏమాత్రం పొంతన లేకుండా తన ఇష్టారాజ్యంగా, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ,అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తున్న అక్రమ నిర్మాణ దారుడు ఈ అక్రమ నిర్మాణం వైపు అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు ఈ అక్రమ నిర్మాణం పై అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు . ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణ దారుణి వద్ద ఎలాంటి ముడుపులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడి ఈ అక్రమ నిర్మాణం పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

- 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోదీ అదే చేస్తారు
- ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉంది
- చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- తొలి విడత 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి
- ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు



# అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అన్నారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది.కాగా సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని



భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు.మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుభా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వామ్యపక్షాలైన సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు ముస్లిం ఓటర్లలో పట్టున్న 'ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్' అధినేత మౌలానా బద్రుద్దీన్ అజ్మల్ కూడా కాంగ్రెస్‌ను కాదని ఆప్ వైపు నిలిచారు. లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలని, ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికే మిత్రపక్షాల్లో ఒక్కొక్క పార్టీ కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతు ప్రకటిస్తుండగా.. మైనారిటీ ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అజ్మల్ ప్రకటన మరొక శరాఘాతంగా మారింది. దేశంలో పరిస్థితులు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సెక్యులర్ ఓట్లను విభజించవద్దని అజ్మల్ వారించారు.



**ద్విముఖ పోరుగా మార్చే వ్యూహం!**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఉంది. పూర్తిగా పట్టణ ప్రాంత ఓటర్లు ఢిల్లీలో ఒకప్పుడు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో దేశవ్యాప్తంగా కొంత పుంజుకున్న కాంగ్రెస్.. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనైనా గెలుపొంది, తన పూర్వవైభవాన్ని చాటుకోవాలని తహతహలాడింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలుపు కోసం శ్రమిస్తోంది. కాంగ్రెస్ ప్రయత్నాలతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముక్కోణపు పోటీగా మారాయి. ముస్లిం మైనారిటీలు, దళిత వర్గాల్లో పట్టున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ వర్గాలు ఎక్కువ సంఖ్యలో నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అయితే ఇది పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది. ముస్లిం మైనారిటీ, దళిత ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చితే.. మిగతా ఓట్లలో మెజారిటీ ఓట్లను బీజేపీ కైవసం చేసుకోవడం సులభతరమవుతుంది. ఒకవేళ ఈ వర్గాలు ఆమ్ ఆద్మీ పార్టీ వెంట నిలిస్తే.. బీజేపీ గెలుపు కష్టతరమవుతుంది. ఈ పరిస్థితిని గ్రహించిన ఇండి-కూటమి పార్టీలు.. కాంగ్రెస్ ప్రయత్నాలను బహిరంగంగా విమర్శించకపోయినా.. తమ మద్దతు కేజ్రీవాల్‌కు ప్రకటించి ముక్కోణపు పోటీని కాస్తా ద్విముఖ పోరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. తద్వారా ఆప్ విజయావకాశాలను దెబ్బతీయకుండా కాపాడాలని చూస్తున్నాయి. అస్సాం నేత బద్రుద్దీన్ అజ్మల్ ప్రకటన ఈ కోవలోనిదేనని అర్థమవుతోంది.

**ముస్లిం ఇలాఖాలో మజ్లిస్ పార్టీ**

ముస్లిం సమాజంలో పాపులారిటీ ఉన్న ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టి తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించారు. వారిలో సీఏఏ వ్యతిరేక అల్లర్ల కేసు నిందితుడు షిఫా ఉర్ రెహమాన్‌ను ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ఓఖ్లా నియోజకవర్గం నుంచి బరిలోకి దించారు. పౌరసత్వ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగిన షహీన్‌బాగ్ ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా పెద్ద సంఖ్యలో నివసిస్తోంది. మరోవైపు నార్త్ ఈస్ట్ ఢిల్లీలో ముస్తాఫాబాద్ నుంచి ఆప్ మాజీ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్‌కు ఎంఐఎం టికెట్ ఇచ్చింది. ఢిల్లీ అల్లర్ల కేసులో తాహిర్ హుస్సేన్ నిందితుడు. ఐబీ అధికారి అంకిత్ శర్మ హత్య కేసులో జైల్లో ఉన్న ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వీలుకల్పిస్తూ.. కోర్టు 12 గంటల కస్టడీ పేరోల్ మంజూరుచేసింది. జైల్లో ఉన్న షిఫా ఉర్ రెహమాన్ తరఫున ఆయన భార్య నూరీన్ ఫాతిమా ప్రచారం చేస్తుండగా.. తాహిర్ హుస్సేన్ తరఫున షమా అంజుమ్ కూడా ప్రచారం చేస్తోంది. తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అసదుద్దీన్ ఓవైసీ కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తన సహజశైలిలో రెచ్చగొట్టే ప్రసంగాలతో ముస్లిం ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. జైల్లో ఉన్న నేతల తరఫున ఆడవాళ్లు చేస్తున్న ప్రచారం సెంటిమెంటును రాజేస్తోంది. మొత్తంగా ఈ రెండు ముస్లిం మెజారిటీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ప్రచారంలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. దీంతో ఈ %ూ×వీ×వీ% పోటీలో ఉన్నచోట ఆ పార్టీకి, లేనిచోట ఆమ్ ఆద్మీ పార్టీకి అన్న చందంగా ముస్లిం ఓటర్ల మనోగతం మారిందని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో గెలుపు ఎలాగూ సాధ్యం కాదని గ్రహించిందో.. మరే కారణమో.. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జోరు తగ్గించింది. తద్వారా ఎన్నికల్లో ముక్కోణపు పోటీ పరిస్థితిని నివారించి బీజేపీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నట్టుగా అర్థమవుతోంది.

**ఢిల్లీలో ఎస్పీ, టీఎంసీ ప్రచారం**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్ధతు ప్రకటించిన సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అర్వింద్ కేజ్రీవాల్‌తో కలిసి జనవరి 30న ఢిల్లీలో ఉమ్మడి రోడ్‌షో నిర్వహించనున్నారు రితాల నియోజకవర్గంలో వారి రోడ్ షో జరుగుతుందని తెలుస్తోంది. ఎస్పీకి చెందిన పలువురు ఎంపీలు కూడా ఆప్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ శతృఘ్న సిన్హా ఢిల్లీలో ఆప్‌కు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. జనవరి 31న శతృఘ్న సిన్హా ప్రచారం చేస్తారని ఆప్ వర్గాలు తెలిపాయి. కాగా ఢిల్లీ అసెంబ్లీని 70 స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికల నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 70 స్థానాల్లో 62లో ఆప్ గెలుపొందగా.. 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది.

## మహాకుంభమేళా వేళ.. అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు..

# ఒక్క రోజే 25 లక్షల మంది దర్శనం

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా కొనసాగుతోంది. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. మహాకుంభమేళా వేళ యూపీలోని ప్రఖ్యాత ప్రదేశం అయోధ్యకు కూడా భక్తులు పోటెత్తుతున్నారు. అయోధ్య రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. ముఖ్యంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున అయోధ్యలోని రామ మందిరాన్ని 25 లక్షల మందికిపైగా భక్తులు సందర్శించినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నట్లు పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వస్తున్న భక్తులు అటునుంచి అయోధ్యకు వస్తున్నట్లు తెలిపింది. కాగా, భక్తుల రాకతో అయోధ్యా నగరి రద్దీగా మారింది. మరోవైపు రానున్న రోజుల్లో అయోధ్యకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రామ మందిరం, హనుమాన్ గర్హి ఆలయాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించింది.



**15 కోట్ల మంది పుణ్య స్నానాలు**

త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. ఇప్పటికే 15 కోట్ల మంది మహాకుంభ్‌లో అమృత స్నానాలు చేశారు. అయితే రేపు మౌనీ అమావాస్య సందర్భంగా .. కుంభమేళాకు ఒక్క రోజే సుమారు పది కోట్ల మందికిపైగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీని కోసం యూపీ సర్కారు భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. గడిచిన 17 రోజుల్లో ప్రతి రోజూ సుమారు కోటి మంది వరకు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. బుధవారం మౌనీ అమావాస్య కోసం భారీ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది.

**మౌనీ అమావాస్య ప్రత్యేకతేంటి..**

మౌనీ అమావాస్య రోజున నదీ స్నానం విశేషమైంది. మహాకుంభమేళాలో అమావాస్య రోజున నిర్వహించే స్నానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 6.45 నిమిషాలకు .. త్రివేణి సంగమంలో స్నానం ఆచరించే భక్తులపై పూలవర్షం కురిపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. షాహి స్నానం నిర్వహించే తేదీల్లో.. నాగ సాధువులు, అకాడాలు భారీ ర్యాలీగా నదీ తీరానికి చేరుకుం టారు. అమృత స్నాన దినాల్లో అదే ఆకర్షణీయమైంది. అయితే సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి.. ఒకే రేఖలోకి రావడం వల్ల.. పవిత్ర నదుల ఆధ్యాత్మిక శక్తి మరింత దిగ్విణీకృతం అవుతుందని భావిస్తారు. హిందూ క్యాలెండర్‌లోని మాఘ కృష్ణ అమావాస్య రోజున.. మౌనీ అమావాస్య వస్తుంది. అమృత స్నాన దినాల్లో.. మౌనీ అమావాస్య స్నానమే ప్రత్యేకమైందిగా భావిస్తారు. ఈ రోజున పవిత్ర నదీ జలం అమృతంలా మారుతుందని చెబుతుంటారు. మౌనీ అమావాస్యను సాధువులు స్నానం చేసే రోజు అని కూడా పేర్కొంటారు. సాంప్రదాయకర రీతిలో మౌనంగా మౌనీ అమావాస్య రోజున స్నానాన్ని ఆచరిస్తారు. జనవరి 28, 29, 30 తేదీల్లో ప్రయాగ్‌రాజ్‌లో స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. మంగళవారం విడుదలైన పార్లమెంటరీ బులిటెన్ ప్రకారం.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు జనవరి 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని.. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతో పాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈ సారి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెడుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి బడ్జెట్ బాగుటుందని అందరూ ఆశిస్తున్నారని తెలిపారు.

## భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఐదుగురు మత్స్యకారులు గాయపడ్డారు. దీనిపై న్యూఢిల్లీలోని శ్రీలంక యాక్టింగ్ హైకమిషనర్‌కు భారత్ మంగళవారంనాడు సమన్లు పంపింది. తీవ్ర నిరసనను ఆయనకు తెలియజేసింది. శ్రీలంక తీరంలోని డెల్ఫ్ ఐలాండ్ సమీపానికి వెళ్లిన 13 మంది మత్స్యకారులను అక్కడి నౌకాదళం మంగళవారం తెల్లవారుజామున అడ్డుకుంది. పట్టుకునేందుకు కాల్పులు జరిగింది. ఈ కాల్పుల్లో ఇద్దరు భారత మత్స్యకారులు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ వివరాలను, న్యూఢిల్లీ తీసుకున్న చర్యలను ఎంఈఏ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇండియాలోని శ్రీలంక హైకమిషనర్‌ను ఈరోజు ఉదయం పిలిపించి తీవ్ర నిరసన తెలియజేసినట్టు పేర్కొంది. పడవలో 13 మంది మత్స్యకారులు ఉండగా, ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో జాఫ్నా టీచింగ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారని, స్వల్పంగా గాయపడిన మరో ముగ్గురికి కూడా చికిత్స జరుగుతోందని తెలిపింది. మరోవైపు, జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు సైతం ఆసుపత్రికి వెళ్లి గాయపడిన మత్సకారులను పరామర్శించారు. వారికి, వారి కుటుంబాలకు అవసరమైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని కొలంబో లోని ఇండియన్ హైకమిషన్ సైతం శ్రీలంక విదేశాంగ శాఖ దృష్టికి తీసుకెళ్లింది. "ఎట్టి పరిస్థితుల్లోనూ బలప్రయోగం చేయడం ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంలో ఇరు ప్రభుత్వాల మధ్య ఉన్న అవగాహనకు తూ.చ. తప్పకుండా పాటించాలి" అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కాగా, శ్రీలంక నౌకాదళం అరెస్టు చేసిన 13 మంది తమిళనాడు, కారైకాల్‌కు చెందిన మత్స్యకారులుగా తెలుస్తోంది.

## ఎంఐఎం అభ్యర్థికి కస్టడీ పెరోల్.. రోజుకు 2 లక్షల డిపాజిట్



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు ముస్తఫాబాద్ నియోజకవర్గం నుంచి ఏఐఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ తాహిర్ హుస్సేన్‌కు సుప్రీంకోర్టు మంగళవారంనాడు కస్టడీ పెరోల్ మంజూరు చేసింది. ఆ ప్రకారం ప్రతిరోజూ పోలీసు ఎస్కార్ట్ మధ్యే జైలు నుంచి బయటకు వెళ్లి 12 గంటల సేపు ఆయన ప్రచారం చేసుకోవచ్చు. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ ఈ వెసులుబాటు కల్పించారు. కస్టడీ పెరోల్ కింద ఇద్దరు పోలీసు సిబ్బంది, జైలు వ్యాను, ఎస్కార్ట్ వాహనానికి అయ్యే ఖర్చు ఆయనే భరించాలని కోర్టు షరతు విధించింది. రోజుకు సుమారు 2 లక్షల చొప్పున రెండ్రోజుల అడ్వాన్స్ డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ అల్లర్ల కేసు నిందితుడైన తాహిర్ హుస్సేన్ తన పార్టీ కార్యాలయానికి వెళ్లవచ్చని, తన నియోజకవర్గం ఓటర్లతో సమావేశం నిర్వహించుకోవచ్చని, అయితే కారవాల్ నగర్‌లోని తన సొంత ఇంటికి వెళ్లకూడదని కోర్టు ఆదేశించింది. తనపై ఉన్న పెండింగ్ కేసుల వ్యవహారంపై కూడా ఆయన మాట్లాడరాదని షరతు విధించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం కోసం కస్టడీ పెరోల్ ఇవ్వాలని తాహిర్ హుస్సేన్ సుప్రీంకోర్టును మంగళవారంనాడు కోరారు. ఎన్నికల ప్రచారం ముగిసేందుకు కేవలం నాలుగైదు రోజులే ఉన్నందున పోలీసు కస్టడీలో ప్రచారం సాగించేందుకు తన క్లయింట్‌ను అనుమతించాలని హుస్సేన్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ అగర్వాల్ అభ్యర్థించారు. అయితే ఈ విజ్ఞప్తిని తోసిపుచ్చాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. కోర్టు ఉపశమనం కలిగిస్తే ప్రతి ఒక్కరూ జైలు నుంచి నామినేషన్ వేస్తుంటారని అన్నారు. కాగా, తాత్కాలిక బెయిల్ కోరుతూ హుస్సేన్ చేసిన విజ్ఞప్తిని జనవరి 22న సుప్రీంకోర్టు నిరాకరించింది. ద్విసభ్య ధర్మాసనం పరస్పర విరుద్ధమైన తీర్పు ఇవ్వడంతో ఆయనకు బెయిల్ రాలేదు. దీనికి ముందు జనవరి 14 నామినేషన్ వేసేందుకు ఢిల్లీ హైకోర్టు ఆయనకు కస్టడీ పెరోల్ ఇచ్చింది. 2020 ఫిబ్రవరి 24న ఢిల్లీలో జరిగిన అల్లర్లలో 53 మంది ప్రాణాలు కోల్పోగా, ఇంటెలిజెన్స్ బ్యూరో స్టాఫర్ అకింత్ శర్మ మృతికి సంబంధించిన కేసులో హుస్సేన్ నిందితుడిగా ఉన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్

# కమిటీ పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ





- ఫలించిన ప్రణవ్ వ్యూహం,కమిటీ నియామకంపై తనదైన శైలిలో వ్యూహరచన
- మూడేళ్ల తర్వాత కొలువుదీరిన నూతన పాలకవర్గం
- కమిటీకి సహకరించిన మంత్రులు ఉత్తమ్, పొన్నం, తుమ్మల ,ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం
- రైతులకు,ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ప్రణవ్ సూచన

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 29** ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆసియా లో రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్ ,నాయినేని రాజేశ్వరరావు,తాళ్లపల్లి శ్రీనివాస్, ఎగ్గేటి సదానందం, మనుపటి సురేష్,గడ్డం దీక్షిత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఎండి రషీద్ పాషా,కందల తిరుపతి, దొడ్డ శ్యామ్ కుమార్, కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి వోడితల ప్రణవ్ అభినందనలు తెలియజేశారు.రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని,మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని,మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తా..స్వప్న సదానందం**

తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు మరింత సేవ చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం అన్నారు..భాద్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం,గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# " పెద్ది "చిల్లర రాజకీయాలు మానుకో

- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 28** :పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టించావో చెప్పాలని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయ మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఉద్దేశించి తెలంగాణ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఘాటుగా విమర్శించారు. ఈసందర్భంగా టీ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక నీరుపేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాయ మాటలతో గద్దెనెక్కి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు కట్టించావో చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మేము ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని మర్చిపోవద్దు అని అన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంలో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామని అన్నారు. గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు. గిర్ని బావి నుంచి నర్సంపేట కు ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకు వస్తానని వ్యాపారులతో పాలాభిషేకం చేసుకున్న సుదర్శన్ రెడ్డి ఏది మరీ ఇండస్ట్రియల్ కారిడార్ అని ప్రశ్నించారు. మిర్చి పరిశోధన కేంద్రం తీసుకువస్తున్నా అని అన్నావు ఎక్కడ నీ మిర్చి పరిశోధన కేంద్రం, నర్సంపేట ను ఇరిగేషన్ సర్క్యూట్ చేస్తా అన్నావు కదా ఏమైందన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఉన్నాయని, ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు ఇలాగే మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు త. కాంగ్రెస్ ప్రభుత్వంపై మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తూ సభలు చాలా చక్కగా ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల తప్పిదాలు తోనే ప్రజలు ఇబ్బందులు పడ్డారన్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక నుంచి మా నాయకుడు గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం



గురించి తప్పుడు మాట మాట్లాడిన నీకు ప్రజలు చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## అఖిల భారత యాదవ మహాసభ

## క్యాలెండర్ ఆవిష్కరించిన రాజారాం యాదవ్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 28:** మల్లాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయం ఆవరణలో మండల యాదవుల సమక్షంలో అఖిల భారత యాదవ మహా సభ 2025 క్యాలెండర్ ను యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి లక్కం మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు సంఘం గంగరాజం , ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బాస్ రాజేందర్, బైరి రవికుమార్ తొట్ల రవి, పోతర్ల ప్రవీణ్ తొట్ల మహేందర్ కంటె నర్సయ్య, సంపతి హరీష్, బైరి రాజకుమార్ సొకాని శ్రీను, సంఘ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాంప్ పేపర్ లు లేక విద్యార్థుల అవస్థలు

వైట్ పేపర్ పై ఫ్రకింగ్ చేసిన మీ సేవా, కళాశాలలో స్వీకరించాలి : కోలా రవీందర్ ముదిరాజ్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 28:** స్టాంప్ పేపర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు విద్యార్థుల ఫీజు మాఫీ కొరకై 20 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉంది కానీ ఎస్ ఆర్ ఓ ఆఫీసులో స్టాక్ లేక ఇబ్బంది పడుతు విద్యార్థులు కార్యాలయం చుట్టూ సమయం వృధా చేసుకుంటున్నారు తిరగని ఆఫీస్ లేదు డిస్ట్రిక్ట్ రిజిస్టర్ ఈ సమస్య పై త్వరగా స్టాకును అన్ని రిజిస్టర్ కార్యాలయం అందించాలని కొన్ని మీ సేవా కేంద్రాలు కాలేజీలు 100 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇస్తే చెల్లవని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు ప్రజల ఇబ్బందిని గుర్తించి త్వరగా స్టాకును అందిస్తారని 20 రూపాయల స్టాంప్ పేపర్ దొరకనప్పుడు 50 రూపాయల పైన గాని 100 రూపాయల పైన గాని వైట్ పేపర్ పై ఫ్రకింగ్ 20 రూపాయల స్టాంపింగ్ చేయించిన మీ సేవా వారు కాలేజీ వారు స్వీకరించాలని సంబంధిత విద్యాశాఖకు కాలేజీలకు ప్రభుత్వం కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని విద్యార్థులు సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## మంద కృష్ణ మాదిగ కు

## పద్మశ్రీ పురస్కారం మాదిగ జాతికి దక్కిన గౌరవం

సంబురాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 28:** కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం మాదిగ జాతికి దక్కిన గౌరవం అని మల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజున సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేశారని అన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఎన్నడూ పదవులను ఆశించకుండా ప్రజల వైపు నిలిచి అనేక సామాజిక ఉద్యమాలను నడిపారని అన్నారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మాదిగ సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ, ఎఎంసి డైరెక్టర్ నూతి పల్లి రాజం,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర రమేష్,మాట్ల సోమయ్య, నల్ల రాజేశ్వర్, మాట్ల శ్రీనివాస్, నల్ల లక్పతి, మాట్ల శేఖర్, ఆకు తోట రంజిత్, మాట్ల ఆంజనేయులు, కనక సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన డిసిసి అధికార ప్రతినిధి రవీందర్ రావు



**షణ్ముఖ వెలుగు ఖానాపురం ప్రతినిధి జనవరి 28:** ఖానా పురం మండలం అయోధ్యా నగర్ గ్రామంలో లక్షల సిసి రోడ్డు పనులను వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో సింగరేణి మైనింగ్ గ్రాంట్ కింద 5 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు అయోధ్యా నగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈకార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ధి శ్రీనివాస్ గౌడ్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు గ్రామ పార్టీ కార్యదర్శి పెల్లి రాజు అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూస మునీందర్ కొంతం రాజు కదురి రాజు భానోత్ వీరన్న బానోతు మల్లేష్ యాకయ్య గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ ఇన్కమ్ టాక్స్ ను

# రద్దు చేయాలి- రావి కంటి పవన్ కుమార్

అసోసియేట్ ప్రెసిడెంట్ టిఆర్టిఎఫ్



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 28:** పన్నుల విధానంలో చాలా దేశాలు మధ్య తరగతి సంక్షేమ కేంద్రీకృతం గా విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత ఆదాయ పన్నును రద్దు చేసి మధ్య తరగతి సాలరీడ్ ఎంప్లాయిస్ ను మరియు మధ్య తరగతి ప్రజలను భారీ పన్నుల నుండి రక్షించాలని టిఆర్టిఎఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రవేశ పెడుతున్నందున పన్నుల విధానంలో మధ్య తరగతిని కాపాడేందుకు మోడీ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాలని పర్సనల్ ఇన్కమ్ టాక్స్ ను పూర్తిగా రద్దు చేయాలని పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మిడిల్ క్లాస్ నెల వారి సంపాదనలో సుమారు 30 శాతం వరకు పన్నుల చెల్లింపులకు పోతే రోజు రోజుకు పెరుగుతున్న విద్య, వైద్యం, మరియు ఇతర అవసరాలు, భరించరాని ఖర్చులు శాలరీడ్ ఎంప్లాయిస్ కు పెనుభారం అవుతున్నాయని టాక్స్ లు పెంచడం వల్ల ద్రవ్య వినిమయం తగ్గి దేశ జిడిపి ప్రమాదంలో పడే అవకాశం ఉందని పవన్ కుమార్ అన్నారు. మెజార్టీ మిడిల్ క్లాస్ ఆశలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ లో నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పవన్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, గంగుల రణధీర్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, చౌడారపు రాంప్రసాద్, యాగండ్ల గంగాధర్, సిరాజ్, గౌరీ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పై బండి సంజయ్

## చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

టీజేఏసీ జిల్లా కన్వీనర్ టీజీ శ్రీనివాస్ డిమాండ్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 28:** గద్దర్ పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని టిజెఎసి జిల్లా కన్వీనర్ టీజి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పనిచేస్తూ వార్డు మెంబర్ స్థాయిలో ఉన్న నాయకుడిలా మాట్లాడడం సరైంది కాదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ఏర్పాటులో గద్దర్ పాత్ర వెలకట్టలేనిదని తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత గద్దర్ కే దక్కుతుందని అన్నారు.

## అర్హత గల ప్రతి

## కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తాం

-వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 28:** తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల తర్వాత తొలి సారిగా కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని,గ్రామసభల ద్వారా లబ్ధిదారుల దరఖాస్తు ఎంపిక జరుగుతుందని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలను, రైతులను,రైతు కూలీలను కాపాడుతుందని వారు అన్నారు.

## జర్నలిస్టు రవి ని పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



**షణ్ముఖ తెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన క్యూ న్యూస్ ప్రతినిధి సీనియర్ జర్నలిస్టు ముల్లక్కల రవి కి ఇటీవల కంటి సర్జరీ జరిగిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షా నూర్ బాబా మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని రవికి మనో ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్ ఉపాధ్యక్షుడు వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ కుమారస్వామికి సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 28:** దశాబ్ద కాలంగా ప్రజలకు సేవలందిస్తున్న నవ తెలంగాణ తెలంగాణ దినపత్రిక ఆలేరు రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సహిత రంగనాయక దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మొర్తాల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సహిత రంగనాయక స్వామి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి వరదరాజులు పోరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదే కాంగ్రెస్ ప్రభుత్వం

**కమలా పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్**



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 28:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా కమలా పూర్ మండల కేంద్రం లోని దేశరాజు పల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. కమలాపూర్ మండల పరిధిలోని దశరాజపల్లి గ్రామంలో ఆరు గ్యారంటీల లబ్ధిదారులందరికీ రైతు భరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోస డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను, అలాగే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఒడితల ప్రణవ్ బాబు కి గ్రామస్తులందరూ ఋణపడి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఝాన్సీ రాణి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచి మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సముద్రాల రమేష్, సముద్రాల శ్రీనివాస్, అంబాల సమ్మయ్య, సురావ సదయ్య, మాజీ వార్డు సభ్యులు సత్యం వెంకటేష్ భార్గవ్,ఇసంపల్లి శంకర్, ఎల్ల బోయిన శ్రీనివాస్, నాగుర్ల రామయ్య కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అల్లం చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టండి- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 28:** 132 డివిజన్ అంగడి పేటలోని అల్లం చెరువును కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన అల్లం చెరువును సమీప కాలనీ వాసులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించేందుకు సుందరీకరించామని, ఈ అల్లం చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూది మెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు అనిల్, పులి మహేష్, కృష్ణ ముదిరాజ్, జి.హెచ్.ఎం.సి. ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రాజేష్, మేనేజర్ అనుషా తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ స్కీం ల తో అప్రమత్తంగా ఉండాలి

**దుగ్గొండి సీఐ సాయి రమణ**





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 28:** గుర్తింపు లేని మల్టి లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా దుగ్గొండి సీఐ ఎం.సాయిరమణ అన్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు హెర్బల్ హెల్త్ కేర్ ఎలక్ట్రికల్ బైక్ , టీవిలు,ఫ్రిజ్ లు గృహోపకరణ వస్తువులు అంటూ మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని, తక్కువ పెట్టుబడి తో తక్కువ సమయంలో అధిక రేట్లకు డబ్బులు వస్తాయని ఆశచూపి నమ్మబలుకుతున్నారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టు వ్యాపారంతో అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంత మందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టి కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్ లోకి వస్తున్నారన్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్ , వాట్సాప్ , టెలిగ్రామ్ , ఇన్స్టాగ్రామ్ , యూట్యూబ్ , ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలిపారు. తొందర పడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %షషష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ% గానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

## కృష్ణానదిని తోడేస్తున్న ఇసుకాసురులు

# అనుమతుల పేరిట ఇసుక అక్రమ రవాణా







**అనుమతి ఒకచోటా తవ్వకాలు మరోచోటా**

**నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారంటూ ఆరోపణలు...**

**అక్రమంగా ఇసుక తరలి పోతున్నా.. పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 28:** దొరికితే దొంగ.. లేకపోతే దొర అన్నచందంగా మారింది ఇసుక మాఫియా విషయంలో రెవెన్యూ అధికారుల తీరు. అక్రమార్కులతో చేతులు కలిపి అక్రమ సంపాదనకు తెర లేపుతున్నారు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు. పెబ్బేరు మండలంలో ఇసుక మాఫియా అక్రమ అనుమతుల పేరిట అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తుండగా, రెవెన్యూ అధికారుల తీరుతో కొన్ని ఘటనలు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అక్రమ ఇసుక తరలింపు విషయంలో పోలీసు యంత్రాంగం పట్టించుకున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు తలెత్తుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఠాగా ఏర్పడి కొంతమంది ఇసుక దందా చేసేవాళ్లు అదే మాఫీయా రుచి మరిగిన కుక్క కరవదు అన్నట్టు పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామం సరిహద్దుల్లోని కృష్ణానదిలో అనుమతుల పేరిట ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పనులు ఎన్ఆర్ఈజీఎస్,సిసి రోడ్ల పేరిట,నూతన గ్రామ పంచాయతీల పేరిట రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై గత ప్రభుత్వంలో ఇసుక మాఫియా చేసిన నాయకులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అనుమతులు తెచ్చుకుని, ఈ అనుమతులను ఆసరాగా చేసుకుని ఇసుక కాంట్రాక్టర్లు, అక్రమార్కులు అనుమతి ఇచ్చిన చోట కాకుండా వేరే చోట తవ్వకాలు జరుపుతూ లక్షల రూపాయల విలువ చేసే ఇసుకను గుట్టుగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి ఒకచోట,తవ్వకాలు మరోచోట చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కృష్ణానదిలో ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు జరపడంతో పరివాహక గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయని తవ్వకాలు నిలిపివేయాలంటూ స్థానిక గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతి ఒక చోట.. తవ్వకాలు మరో చోట... ఇసుక కాంట్రాక్టర్లకు, ఇసుకాసురులకు తవ్వకాలకు అనుమతులు ఇవ్వడమే తరువాయి కృష్ణానదిలో ఇసుకాసురులు గద్దల్లా వాలిపోయి విచ్చల విడి తవ్వకాలు జరుపుతుంటారు. పెబ్బేరు మండలంలోని శాఖాపురం గ్రామ పరిధిలోని ఒక చెట్టు వాగు దగ్గర ఇసుక తవ్వకాలకు రెవెన్యూ అధికారుల యంత్రాంగం అనుమతులు ఇవ్వడమే ఇసుకాసురులకు వరంగా మారింది. ప్రభుత్వం ప్రకటించిన రీచ్ ప్రదేశంలో మాత్రమే అధికారులు గుర్తించిన ప్రదేశాల్లో ఇసుక తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. కానీ ఇసుకాసురులు అనుమతి ఒకచోటనైతే తవ్వకాలు మరోచోట జరుపుతున్నారని స్థానిక గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీస్ అధికారులు స్పందిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం ఇసుకాసురులకు వత్తాసు పలుకుతూ పర్మిషన్ ఇచ్చామంటూ చేతులు దులిపించుకోవడం రెవెన్యూ అధికారులు మామూలుగానే తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాక నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్లలో పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతిరోజూ లక్షల రూపాయల విలువ చేసే ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇదంతా స్థానిక రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా అనుమతుల పేరుతో ఇసుక మాఫియాను అరికట్టడంలో పోలీసు యంత్రాంగం పట్టించుకున్నప్పటికీ అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై కూడా ఉందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

**చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...తహసీల్దార్ లక్ష్మి**

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.గతంలో భారీ మొత్తంలో రామాపురం, శాఖాపురం గ్రామంలో ఇసుక డంపింగ్‌లను సీజ్ చేశాం. ఇసుక దందాకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.

**ఇసుక ట్రాక్టర్లు పై ప్రత్యేక నిఘా....పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై ప్రత్యేక నిఘా ఉంచుతాం. గతంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేశాం. వారిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసాం.అనుమతి లేని ఇసుక రవాణాపై తమ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

## రైతు భరోసా సాయం... రైతుల సంతోషం....

**ఎమ్మెల్యే మెఘా రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 28 :** తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా స్కీమ్ కు సంబంధించి నిధులను ప్రభుత్వం జనవరి 26 న రైతుల ఖాతాల్లో జమ ప్రారంభించింది.ఏడాదికి ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచిన ఆర్థిక సహాయం రైతుల ఖాతాల్లో జమ అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 606 గ్రామాల్లో సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడం ప్రారంభించింది. రూ.570 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో రైతు భరోసా సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని పైలట్ ప్రాజెక్టు కింద ఈర్లదిన్నె గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆ గ్రామాన్ని ఎంపిక చేయడంతో ఈర్ల దిన్నె గ్రామంలో టపాసులను కాల్చి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి గ్రామస్థులు,రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్,రవీందర్ నాయుడు, మార్కెట్ డైరెక్టర్ నరసింహ నాయుడు, శివకుమార్ సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బాలస్వామి,రాజశేఖర్ రెడ్డి, నరేష్,వేణు,లక్ష్మణ్,జయన్న మరియు రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గో బ్యాక్ సోలార్ ప్రాజెక్ట్ అంటున్న గూడూరు ప్రజలు








**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి జనవరి 28:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల పరిధిలోని గూడూరు గ్రామ పంచాయతీ 143 సర్వే నెంబర్ లో గల భూమిలో సోలార్ ప్రాజెక్ట్ పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో గూడూరు గ్రామ పెద్దలు, యూత్ గ్రామ ప్రజలు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి సంబంధించిన భూమిలో పలు విద్యాసంస్థలు నిర్మించారని వాటి వలన ఎటువంటి ప్రయోజనం పొందకపోగా భూమిని కోల్పోయి తీవ్ర నష్టం కలిగిందని. ఇళ్ల స్థలాలు లేకుండా ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ఈ స్థలంలో ఇప్పటికే ఐకెపి సెంటర్ ఉందని గూడూరు క్లస్టర్ కింద ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల రైతులకు వడ్లు ఆరబోసుకో దానికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు లోని యువకులు గ్రౌండ్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసు ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్న యువకులకు గ్రౌండ్ లేక వ్యాయామాలకు ఇబ్బందిగా ఉందని దానికోసం మినీ గ్రౌండ్ కావాలని కోరుకుంటూ ఈ స్థలంలో ఎటువంటి సోలార్ ప్రాజెక్టును నిర్మించకూడదని గ్రామ కార్యదర్శికి మండల తహసిల్దార్ కు పంచాయతీరాజ్ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే భూములు కోల్పోయి తీరని నష్టాన్ని ప్రభుత్వం కలిగించిందని ఇందులో మాజీ ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పాక లక్ష్మీ రవీందర్, టిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ సంగని సాంబయ్య , మాజీ వార్డ్ మెంబర్ నరిగే రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి బాబు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి శెట్టి శేఖర్, వంగ అశోక్, గ్రామ యూత్ సభ్యులు కుమ్మరి ప్రకాష్,పునం, శివ, అఖిల్, రామకృష్ణ,శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఇకపై ఇటువంటివి సహించేది లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్

# ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి జనవరి 28:** జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు .మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని ఉగ్రవాది తో పోల్చడం పై బండి సంజయ్ వ్యాఖ్యలను జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండించారు కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం నీతి మాలిన చర్య అని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వము అని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా భావిస్తు అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నారో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు హంతకుడు బిజెపి భావాజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం మరి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళం తో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం లో ముఖ్య భూమిక పోషించారు. అలాంటి వాగేయకారుడైన గద్దర్ ను మీరు అవహేళన చేయడం ఏమాత్రం సరికాదని మీరిచ్చే అవార్డులు రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని కొనియాడారు. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచించారు తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏం నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేకే అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని, నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని, ఇలాగే కొనసాగితే ఖబర్దార్ బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్ల మీద తిరుగనియ్యమని, ఎక్కడికక్కడ సంజయ్ ను అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ను సన్మానించిన జమ్మికుంట ప్రముఖులు

అభివృద్ధి లో ఛైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజేశ్వరరావు..



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 28:** జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కళ్లపల్లి రాజేశ్వరరావు ను మంగళవారం తన నివాసంలో ప్రజలు సన్నిహితులు, అభిమానులు, పలు వార్డుల పెద్ద మనుషులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చైర్మెన్ గా సేవలందించి ప్రజల మన్ననలను పొందారని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. పట్టణంలోని ముప్పై వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్లా కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఐదు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఎంతో సేవ చేశారని ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు .. ఈ కార్యక్రమంలో భూపతి సంతోష్, నరసన్న, రాజగోపాల్ సతీష్, చందు, రమేష్,ఋషి, సాగర్, సంపత్, గంగన్న,అశోక్, కిరణ్,చారి, రమేష్, జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య,చిరంజీవి, రవి, మహేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష కొండ గ్రామ భూ తగాదా కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 28:** వర్ష కొండ గ్రామంలో భూ తగాదా కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష 2017లో వర్ష కొండ గ్రామంలో జరిగిన భూ తగాద కేసులో నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య ఏ లస్మయ్యకు మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి డి. నాగేశ్వరరావు మంగళవారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించారు. 2017లో వర్ష కొండ గ్రామానికి చెందిన రేగుంట చిన్న లక్ష్మయ్య ఏ లస్మయ్య, అదే గ్రామానికి చెందిన సల్వాల రాజేందర్ అనే వ్యక్తిపై భూ తగాద నేపథ్యంలో గొడ్డలితో దాడి చేసి హత్యా ప్రయత్నం చేశాడు. బాధితుడి భార్య సల్వాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్సై బి. రాము నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఎస్సై బి రాము నిందితుడికి వ్యతిరేకంగా సాక్ష్యాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు కేసును విచారించి నిందితుడికి శిక్ష విధించింది. అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్సై బి. రాము కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేయగా కోర్టు కానిస్టేబుల్ ఎస్. కవిత సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి కోర్టుకు వాంగ్మూలం ఇచ్చేలా చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మరియు మెట్ పల్లి డీఎస్పీ ఏ. రాములు ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేట్లు చేసిన అప్పటి ఎస్సై బి. రాము మరియు కోర్టు కానిస్టేబుల్ ఎస్. కవిత ను అభినందించారు.

## ఎక్స్ పీరియం పార్క్ బాగా నచ్చింది

-మొదటిపేజీ తరువాయి


నాటారు. ఇక్కడ అద్భుతమైన కలాఖండాన్ని నిర్మించారు" అంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి ఈ పార్క్‌ను చూసి ముచ్చట పడ్డారని తెలిపారు. ఈ పార్క్‌లో వెడ్డింగ్స్, ఈవెంట్స్ ప్లాన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పార్క్‌తో చాలా మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. రామ్‌దేవ్ ఒక వ్యాపారిలా కనిపించరని.. ఆయన ఒక కళాకారునిగానే కనిపిస్తారన్నారు. హైదరాబాద్ శివారులో ఎక్స్ పీరియం పార్క్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని.. అందుకే మనసుకు దగ్గరయ్యారని తెలిపారు. 25 ఏళ్లుగా రామ్‌దేవ్ మొక్కలు, శిలలపై రీసెర్చ్ చేస్తున్నారని అన్నారు. ఎక్స్ పీరియం పార్క్ తెలంగాణ రాష్ట్రానికి అందం తెస్తుందని.. ఈ పార్క్ ను కళాహృదయంతో చూడాలని అన్నారు. ఎవరైనా భూములు ఉంటే రియల్ ఎస్టేట్ చేస్తున్నారని.. డబ్బులు ఉంటే వ్యాపారం చేస్తున్నారని.. కాని రాందేవ్ ఫ్యాషన్‌తో ఇక్కడ పార్క్ డెవలప్ చేశారని చెప్పారు. వచ్చే చలికాలంలో ఇక్కడ సినిమా షూటింగ్ చేస్తా అని చెప్పినట్లు మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.

**ఇది పనికిమాలిన పిటిషన్...**

చిలుకూరులోని ప్రొద్దుటూరు వెస్టన్ సెంటర్‌లో ఎక్స్‌పీరియం పార్క్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. 150 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో రామ్‌దేవ్‌రావు ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన

## కొండాపూర్ ఒడ్యాడు గ్రామాల రహదారి బ్రిడ్జి నిర్మాణానికి 7 కోట్లు నిధులు మంజూరు




GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Panchayat Raj & Rural Development Department – Maintenance of Rural Roads - BT Renewals to badly damaged roads which required renewal in the State - Administrative Sanction - Accorded - Orders - Issued.

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (ROADS) DEPARTMENT

G.O.Rt.No.59 Dated:24.01.2025.
Read the following:-

From the ENC, PR, Hyderabad, Lr.No.AE/DEE/PRED/MRR Proposals/ 2024-25, Dt: 30.12.2024.

*****

ORDER:


Government after careful examination of the proposal in the reference read above, hereby accord administrative sanction for the no. of (910) BT Renewals with an estimated cost for an amount of Rs.128866.07 Lakhs (Rupees Twelve Hundred Eighty Eight Crores Sixty Six Lakhs and Seven Thousand only) under MRR grant for the financial year 2024-25. The Constituency wise work list appended as Annexures (1- 92) to this G.O.

2. The amount sanctioned in para (1) above shall be met from the following Head of Account:

"MJH- 3054 - Roads & Bridges,
SMJH- 04 - District & Other roads,
MH- 196 - Assistance to Zilla Parishads,
GH- 00 - Not applicable,
SH- (12) - Assistance to PRIs for Maintenance of Rural Roads,
DH- 270 - Minor works,
SDH- 272 - Maintenance."

3. The Engineer-in-Chief, Panchayat Raj/The Superintendent Engineers/District Panchayat Raj Engineers concerned shall verify that the works are sanctioned in para (1) above are not already sanctioned/ grounded/semi finished under any other grants. Any discrepancy noticed should be brought to the notice of the Government immediately. The above instructions shall be followed scrupulously. If such works as sanctioned in this GO are already grounded etc., they shall be deemed to have been cancelled automatically and the same shall be informed to the Government immediately for taking further necessary action. The works shall be tendered/ grounded only, if the amount now sanctioned is sufficient to complete it in full shape. Any deviation from the above instructions will be dealt with severely. The works shall be taken-up as per the rules in force.

4. The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad shall take necessary action in the matter.


::2::

5. This order issues with the concurrence of Finance (EBS.VIII) Department vide their U.O.No.2876/05/A1/EBS.VIII/2025, dt:18.01.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad.
Copy to:
The SE, PR concerned through the ENC, PR, Hyderabad.
The Director of Works & Accounts, Telangana State, Hyderabad.
The Finance (EBS.VIII) Department.
The PS to Hon'ble Minister (PR,RD&RWS).
SF/SC.

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 28:** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి తో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల రోడ్ల మరమ్మతులకు(ఎం ఆర్ ఆర్ గ్రాంట్) 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు

మేడిపల్లి మండలం

**మేడిపల్లి మండలం కొండాపూర్ ఒడ్యాడు గ్రామాల మధ్య రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 7 కోట్లు మంజూరు**

కొండాపూర్ ఒడ్యాడు ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బ్రిడ్జి,పలు రోడ్ల మరమ్మతులకై 7 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుందారపు జలంధర్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 28:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మాజీ జడ్పిటిసి కుందారపు జలంధర్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దావోస్ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించడంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య భూమికను పోషించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేశారు వారితో పాటు ఉమ్మడి మేడిపల్లి మండల మాజీ జడ్పిటిసి కుందారపు జలంధర్ ఉన్నారు.

## హాస్టల్ నుండి పారిపోయి వచ్చిన ఇద్దరు బాలురు లు

పోలీసులకు అప్పజెప్పిన యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి పెంట ప్రణయ్ తేజ




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 28:** సోమవారం రాత్రి మెట్ పల్లి బస్టాండ్ లో ఇద్దరు బాలురు లు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆ బాలురు లను విచారించగా మేము భీంగల్ మైనార్టీ హాస్టల్ నుండి పారిపోయి వచ్చామని మా ఊరు గుమ్మిర్యాల అని తెలుపడం తో యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి పెంట ప్రణయ్ తేజ పట్టణ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు షేర్ భరత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖాజా అజీమ్ లు 100కు ఫోన్ చేసి ఆ బాలురు లను పోలీసులకు అప్పగించారు అనంతరం వీరు చేసిన మంచి పనికి పలువురు వీరిని అభినందించారు

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 28:** ఎ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గంధం నాగేశ్వర్ రావు, చీఫ్ అడ్వైజరీ కందుల లక్ష్మి నారాయణ పటేల్, అధ్యక్షుడు తిపిరి రాజ బాబు నాయకులు గడ్డం శ్రీనివాస్, పంతులు నర్సింహా మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ఫ్లాప్.. హిందీలో పూరీ జగన్నాథ్-రామ్ టీంకు డబుల్ ఇస్మార్ట్ సర్‌ప్రైజ్

పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. 2024 ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. కొన్ని సినిమాలు తెలుగులో అట్టర్ ఫ్లాప్‌గా నిలిచినా.. హిందీలో మాత్రం బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుంటాయి. ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ కూడా ఇదే లైన్‌లోకి వచ్చేసింది. రామ్ పోతినేని-పూరీ టీంలో జోష్ నింపే క్రేజీ వార్త ఒకటి బయటకు వచ్చింది. ఇస్మార్ట్ శంకర్ హిందీ డబ్బింగ్ వెర్షన్ ఆన్‌లైన్‌లో అద్భుతమైన రెస్పాన్స్ రాబట్టుకుంది. ఈ చిత్రాన్ని యూట్యూబ్‌లో RKD Studios రిలీజ్ చేయగా.. 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1 మిలియన్ లైక్స్ తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఫెయిల్యూర్‌తో నిరాశలో మునిగిపోయిన పూరీ టీంకు ఇది ఖచ్చితంగా బూస్ట్ ఇచ్చే విషయమే అని చెప్పొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటించగా.. షాయాజీ షిండే, అలీ, గెటప్ శ్రీను ఇతర కీలక పాత్రల్లో నటించారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిన ఈ మూవీకి మణిశర్మ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. రామ్ పోతినేని ప్రస్తుతం మహేశ్ బాబు పీ డైరెక్షన్‌లో రాపో 22లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉంది.



## మోహన్‌లాల్‌తో.. మాళవిక రొమాన్స్

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్ ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.





## వార్ 2లో మహేశ్ బాబు?

గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది. మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్. అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే. ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## గెట్ రెడీ ఫ్యాన్స్

### పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు నుంచి అదిరిపోయే వార్త

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు వస్తున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు  జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారని తెలిసిందే. ఈ పాటను పవన్ కల్యాణ్ పాడగా.. దీనికి సంబంధించిన బీటీఎస్ వీడియోను జనవరి 29 మధ్యాహ్నం 2 గంటలకు లాంచ్ చేయనున్నట్టు డబ్బింగ్ స్టూడియో స్టిల్ షేర్ చేశారు. ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న ఈ సాంగ్ లిరిక్స్ అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com